# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 15 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8





## మోడీ నాయకత్వంలో

# అగ్రగామిగా భారత్

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**ఎమ్మెల్సీలుగా అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలను గెలిపించండి**

జిన్నారం/ పటాన్‌చెరు, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్): సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో బిజేపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడికి , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మెదక్ యంపి రఘునందన్ రావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో సరియైన అభ్యర్థులను ఎన్నుకోవడం ద్వారా నే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశాన్ని నాశనం చేయాలని ప్రయత్నం చేసే పాకిస్తాన్ బిజేపి దాటికి తట్టుకోలేక పోయిందని అన్నారు. గతంలో ఎక్కడపడితే అక్కడ బాంబుల దాడిచేసే ముష్కరుల జాడేలేదన్నారు. పాకిస్తాన్ దాడులతో తెగబడుతూ ఉగ్రవాదం పెంచిందో...

మిగతా2లో



రైతు భరోసా..

# కొంతమేర నిరాశ!

- విస్తీర్ణం పెరిగిన సర్వే నంబర్లు రైతు భరోసా వెబ్సైట్లో బ్లాక్ ...
- టెక్నికల్ సమస్యలతో రైతుల ఇబ్బందులు...
- ఆరాతీస్తున్న అన్నదాతలు... అధికారుల వద్దకు పరుగులు

**కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ. 6 వేలు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం తీరా నగదు ఇచ్చే సమయంలో అనేక కొర్రీలు పెడుతూ రైతులకు సాధ్యమైనంత వరకు సాయంతగ్గించే ప్రయత్నాలు చేస్తుందననే విమర్శ లు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం ఎకరాకు సంవత్సరానికి రూ.10 వేలు అందిస్తే ఎన్నికల సమయంలో ఎకరాకు సంవత్సరానికి రూ.15 వేలు అందిస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆర్థికపరిస్థితి బాగోలేదంటూ ఆ సాయాన్ని 12వేలుగా నిర్ణయించింది. అవైనా సక్ర మంగా ఇస్తున్నారా? అంటే కొన్ని ప్రాంతాల్లో లేదనే సమాధానమే వస్తున్నది. నగదు పంపిణీ సమయంలో అనేక కొర్రీలు పెట్టి.. ఇచ్చే సాయాన్ని మరింత తగ్గిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొదటిసా రిగా గత నెల 27న మండలానికి ఓ గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ గ్రామానికి చెందిన రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నగదును జమ చేసింది. తర్వాత ఈ నెల ఐదో తేదీన ఎకరా వరకూ భూమి ఉన్న రైతులకు, తదుపరి ఈ నెల 9వ తేదీన రెండు ఎకరాల వరకూ, బుధవారం మూడు ఎకరాల వరకూ ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమ చేసింది. అయితే..

మిగతా2లో



# సొసైటీల కాలపరిమితి పెంపు...

**ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు...**

**ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 108 సొసైటీలు**



వివరాలు 3లో



## బెల్లమే తల్లులకు

# బంగారం...

2లో

**భక్తుల నివేదన..**

**వన దేవతలకు నైవేద్యం**

**నిలువెత్తు బెల్లం సమర్పించడం ఆనవాయితీ**

**జాతరలో ఆరోగ్య పరిరక్షణకు దివ్యౌషధమే**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): వనదేవతల జాతరలో బెల్లాన్ని బంగారంగా భావిస్తారు. మేడారం జాతరలో తల్లులకు బెల్లమే నైవేద్యంగా నివేదిస్తారు. ఈ క్రమంలో మేడారంలో ఎక్కడ చూసినా బెల్లం అమ్మకాలు.. నిలువెత్తు తూకాలతో భక్తి భావపు పరిమళాలు విస్తరిస్తున్నాయి. ఈ జాతరకు బెల్లానికి ఎంతో సంబంధం ఉంది. మేడారంలో బెల్లాన్ని బంగారమని పిలుస్తారు. అమ్మవార్లకు బెల్లాన్నే నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.



## రెక్కల రామక్క జాతరకు ఎస్పీకి ఆహ్వానం

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)**
మండల పరిధిలోని మర్కోడు గ్రామ పరిధిలో గల పెద్దూరులో అంగరంగ వైభవంగా జరగనున్న కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల, రామక్క దేవుడి జాతర మహోత్సవానికి రావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శర్మను రెక్కల రామక్క ఆలయ ఉత్సవ కమిటీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సాధనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కొమరం రామ్మూర్తి, కొమరం రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, సతీష్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలో అగ్రగామిగా భారత్



**(మొదటిపేజీ తరువాయి..)**
పాకిస్థాన్ పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధానిగా పనిచేసిన ఈపదేళ్ల కాలం లో నీతివంతమైన పాలన సాగుతోందని సాంకేతిక రంగంలో మన దేశాన్ని మోడీ అగ్రగామిగా నిలిపారన్నారు. గతంలో రెండు సెల్ ఫోన్ కంపెనీల నుంచి నాలుగువందల కంపెనీలకు పెరిగిందని యాపిల్ వంటి సంస్థలు మన దేశానికి వచ్చాయని కారణం బిజెపి ప్రభుత్వం కృషి కొనియాడారు. రష్యా,ఉక్రేయిన్ మధ్య యుద్ధం ఆపి భారతీయులను స్వదేశానికి తిరిగి తప్పించిన ఘనత బిజెపిదేనన్నారు. 2014 లో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఉందని, కాని కేసీఆర్ పాలన అనంతరం ప్రస్తుతం ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిందని ఎద్దువా చేశారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలనలో జీహెచ్ఎంసీ లో మౌళిక సదుపాయాలను కల్పించే పరిస్థితిలో లేకుండా పోయిందని దేశంలో అత్యంత దివాళా తీసిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం మారిపోయిందనిన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఎలా ఉన్నాయో.. బిజేపి పాలిత రాష్ట్రాలు ఎలా ఉన్నాయో ప్రజలు గుర్తించాలని తెలంగాణలో బిజేపి పటిష్టంగా మారుతోందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు.

## మార్కెట్ యార్డులో సరుకు భద్రం

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్ ) :**
మార్కెట్ యార్డులో పసుపు సరుకు భద్రంగా ఉందని, ఎలాంటి అపోహలు నమ్మవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ మార్కెట్ యార్డు రాష్ట్రములోనే అతిపెద్ద రెండవ మార్కెట్ గా పేరుందని, అనునిత్యము నిజామాబాద్ జిల్లానుండేగాక పొరుగు జిల్లాల నుండి రైతుసోదరులు సైతం తమ పంట ఉత్పత్తులను, సరుకును యార్డుకు తీసుకు వస్తారని అన్నారు. యార్డులో రైతుసోదరుల ముందే సరుకును కుప్పలుగా పోసి, తమ సరుకులను ఆన్ లైన్ ఇ-నామ్ పద్ధతిపై పూర్తి పారదర్శకతతోనే అమ్మకము జరుగుతుందని, రైతు సోదరుల ముందే కాంటా చేసి విక్రయాలు జరుపుతామని తెలిపారు.మార్కెట్ యార్డునకు సంబంధించిన సెక్యూరిటీ సిబ్బంది ఎల్లవేళల నిఘా ఉంటుందని, యార్డులో ప్రధానమైన కూడలిలలో, షెడ్లలో సిసి కెమోరాలను ఏర్పాటు చేశామని అన్నారు. అంతేగాకుండా సంబంధిత ప్రతి కమీషన్ ఏజెంట్స్ వారి సెగ్మెంట్స్ యందు ఒక్కొక్క కమీషన్ ఏజెంట్, వారి వాచ్ మెన్ నిఘా ఎప్పుడు ఉంటుందని, రైతుసోదరుల సరుకు మార్కెట్ యార్డులో చాల భద్రముగా ఉందని తెలిపారు.



# రైతు భరోసా.. కొంతమేర నిరాశ!

**(మొదటిపేజీ తరువాయి..)**
వాటిలో చాలామంది రైతులకు తమకున్న విస్తీర్ణం మేరకు కాకుండా తక్కువ నగదు జమ అయ్యిందని సమాచారం.

**విస్తీర్ణం పెరిగిన సర్వే నంబర్లు బ్లాక్..!**
సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని శాంతినగర్ రెవెన్యూ పరిధిలో తిరు అన్నారం గ్రామంలో ఓ రైతుకు రెండు ఎకరాల పొలం ఉంది. సర్వేనెంబర్ రైతు పేరు భరోసా లిస్టులో నమోదయి ఉన్నప్పటికీ పెయిడ్ ఎక్టెండ్ దగ్గర జీరో రావడంతో ఆ రైతు ఎకౌంట్లోకి నగదు జమ కాలేదు. ఇది టెక్నికల్ ప్రాబ్లం వల్ల జరిగిందని అధికారులు చెబుతున్నారు. రెండు ఎకరాల భూమి వేరువేరు సర్వేనెంబర్ లో ఉంటే కేవలం ఒక సర్వే నెంబరులో ఉన్నటువంటి కొత్త భూమికి మాత్రమే నగదు పడుతుండడం మిగతా సర్వే నెంబరులో ఉన్నటువంటి భూమికి నగదు పడకపోవడమంటివి జిల్లా వ్యాప్తంగా అనేక సంఘటనలు ఉన్నాయి. మరి కొంతమంది రైతుల సర్వే నెంబర్లు తప్పుగా నమోదు కావడం సర్వేనెంబర్ సగం మాత్రమే పడడం వంటివి టెక్నికల్ ప్రాబ్లమ్స్ అనేకము ఉన్నాయి.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కీతవారి గూడెం రెవెన్యూ గ్రామంలో ఒక సర్వే నంబర్లో ఉన్న వాస్తవిక విస్తీ ర్ణం కన్నా ఎక్కువ నమోదు చేసి ఉంది. దీంతో రైతు భరోసా వెబ్సైట్లో ఆ సర్వే నంబర్ను అధికారులు బ్లాక్ చేసినట్టు తెలుస్తున్నది. ఫలితంగా ఆ సర్వే నంబర్లలో ఎంత మంది రైతులు ఉన్నా.. వారికి ఉన్న విస్తీర్ణం మేరకు రైతు భరోసాను పూర్తిగా నిలిపివేశారని సమాచారం. ఈ కారణం గానే చాలా మంది రైతులకు తమకు ఉన్న విస్తీర్ణం కంటే తక్కువ విస్తీర్ణానికి నగదు జమ అయినట్టు తెలిసింది.

**కార్యాలయాలకు పరుగులు..**
సూర్యాపేట జిల్లాలో చాలామంది రైతులు తమకు ఉన్న భూమి మొత్తం సాగు చేస్తున్నా రైతు భరోసా సాయం ఎందుకు తగ్గిందో అర్థం కాక తల పట్టు కున్నారు. ప్రారంభంలో ఒకరిద్దరు అధి కారులను అడుగగా.. సర్వే నంబర్ లో విస్తీర్ణం పెరిగిన రైతులందరికీ సాయంఆగిపోయిందంటూ వారు సమాధానం చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న నగదు తగ్గిన రైతులందరూ రెవెన్యూ, వ్యవసాయ అధికారి కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. నగదు తక్కువగా జమ అయిన రైతుల్లో పలువురు వెంటనే మీ సేవకేంద్రాల వద్దకు వెళ్లి, తమ పేరున 1 బీ తీసి చూడగా అందులో మొత్తం విస్తీ ర్ణం వస్తున్నది. ఆన్లైన్లో భూమి మొత్తం చూపుతుండగా నగదు మాత్రం ఎందుకు తక్కువ పడిందో అర్థం కాక రైతులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. చాలామంది రైతులు ఈ 1బీని తమ వెంట తీసుకువెళ్లి వ్యవసాయ అధికారి కార్యాలయంలో చూపగా.. రైతు భరోసా వెబ్సైట్లో విస్తీర్ణం పెరిగిన సర్వే నంబర్ల కు మాత్రమే ఇలా జరిగిందని సమాధానం వచ్చింది. ఇదే విషయంపై ఇతర రైతులను ఆరా తీయగా.. వారు సైతం తమకూ నగదు జమ కాలేదని చెప్పడంతో రైతులు అవాక్కయ్యారు.

**ఆందోళనలో రైతులు..**
వాస్తవికంగా భూమిని కలిగి ఉండి, ప్ర స్తుతం సాగులో ఉన్నప్పటికీ కొందరు రైతులకు నగదు జమ కాకపోవడంతో ఇప్పుడు ఏం చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. ఇందులో ఒక ఎకరం రెండు ఎకరాల లోపు భూములు ఉన్న ఎక్కువ మంది రైతులకు ఈ పరిస్థితి ఎదురు కావడంతో వారు మరింత ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ అధికారుల వద్దకు పోతే.. ఇలా ఎందుకు జరిగిందంటూ తిరిగి తమనే ప్రశ్నిస్తు న్నారని పలు రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారి కార్యా లయానికి వెళితే ఈ విషయం చెప్పారు కానీ.. ఇప్పుడు ఏం చేయాలనేది మాత్రం చెప్పడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులు అసలు భూమి కలిగి ఉన్న రైతులే ఏవరో గుర్తించి, వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# బెల్లమే తల్లులకు బంగారం...

- **భక్తుల నివేదన.. వన దేవతలకు నైవేద్యం**
- **నిలువెత్తు బెల్లం సమర్పించడం ఆనవాయితీ**
- **జాతరలో ఆరోగ్య పరిరక్షణకు దివ్యౌషధమే**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
వనదేవతల జాతరలో బెల్లాన్ని బంగారంగా బావిస్తారు. మేడారం జాతరలో తల్లులకు బెల్లమే నైవేద్యంగా నివేదిస్తారు. ఈ క్రమంలో మేడారంలో ఎక్కడ చూసినా బెల్లం అమ్మకాలు.. నిలువెత్తు తూకాలతో భక్తి భావపు పరిమళాలు విస్తరిస్తున్నాయి. ఈ జాతరకు బెల్లానికి ఎంతో సంబంధం ఉంది. మేడారంలో బెల్లాన్ని బంగారమని పిలుస్తారు. అమ్మవార్లకు బెల్లాన్నే నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. తల్లుల గద్దెల వద్ద నుంచి చిటికెడు బెల్లం తీసుకెళ్లినా సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని భక్తులు విశ్వసిస్తారు. మేడారం మహాజాతరకు దశాబ్దాల చరిత్ర ఉంది. కాకతీయులు కాలం నుంచే ఇది జరుగుతోంది. కరుడుగట్టిన నిజాం ప్రభువుల కాలంలోనూ ఈ వన వేడుక నిరంతరాయంగా జరిగేదని చెబుతుంటారు.

**నాటినుంచి బెల్లమే నైవేధ్యం..**
మొదటి నుంచే గిరిజనులు, గిరిజనేతరులు ప్రతి ఒక్కరు తల్లుల సేవకు తరలి వస్తుంటారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు బెల్లాన్నే అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ఒకప్పుడు వాహనాలు లేని కాలంలో వన దేవతల దర్శనానికి లక్షలాది మంది భక్తులు ఎడ్లబండ్లపై మేడారానికి వచ్చేవారు. పూర్వం సుదూరాల నుంచి మైళ్ల కొద్దీ ప్రయాణించి తల్లుల దరికి చేరుకునేవారు భక్తులు. మేడారానికి చేరుకొని దాదాపు వారం రోజుల గడిపేవారు. ఈ క్రమంలో ఆకలైనప్పుడు త్వరిత శక్తి (ఎనర్జీ)ని అందించే స్వభావం కలిగిన బెల్లం పానకంతో తయారు చేసే ఆహార పదార్థాలను తినేవారు. బెల్లం పానకంలో పల్లి గింజలు, పుట్నాలు వేసి తయారు చేసే ముద్దలను ఇష్టంగా తినేవారు. ప్రస్థుతం ఆకాశమార్గంలోనూ మహిమ గల మాతల దరికి చేరే మహాసౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

**చిటికెడు బెల్లం దొరికినా మహాభాగ్యమే..**
మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో బెల్లానికి ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. 'తులాబారం' పేరిట కిలోల కొద్ది బంగారాన్ని తల్లుల గద్దెల వద్ద సమర్పించుకుని మొక్కులు తీర్చుకుంటారు. అయితే తల్లుల గద్దెల వద్ద ఉన్న చిటికెడు బెల్లాన్నైనా ఇంటికి తీసుకెళ్తె తమ ఇంట పసిడి పంటే ఆనే విశ్వాసం భక్తుల్లో ఉంది. అందుకే మేడారం జాతరలో గద్దెల వద్ద కిలోల కొద్ది బంగారాన్ని తీసుకొచ్చి సమర్పిస్తుంటారు. తిరుగు ప్రయాణంలో మాత్రం గద్దెల వద్ద నుంచి చిటికెడు బెల్లం కావాలని పోటిపడతారు. గద్దెల వద్ద తల్లుల పాదాల చెంత పడే బెల్లానికి ఎంతో పవిత్రత ఉంటుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. బెల్లంతో పాటు గద్దెల వద్ద పసుపు, కుంకుమ , చీర, సారెలను తీసుకెళ్లేందుకు పోటీ పడుతుంటారు.

**పేద భక్తుడికి బెల్లమే బంగారం..**
గిరిజన, గిరిజనేతరులు లక్షలాది మంది భక్తులు తరలి వచ్చే మేడారం సమ్మక్క%-%సారలమ్మ జాతరలలో బెల్లమే బంగారంగా పేరొందింది. బెల్లం నైవేద్యంగా సమర్పిస్తే చాలు గిరి దేవత కోరిన కోర్కెలు తీరుస్తుందనే నమ్మకం పేద భక్తుల్లో పరవశమై ఉంది. నిలువెత్తు బంగారాన్ని తల్లికి తూకం వేసి సమర్పిస్తే ఆ తల్లికి ఇష్టమైన నైవేద్యం అందుతుందని కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమని భక్తులు నిలువెత్తు బంగారాన్ని సమర్పిస్తారు.

# రేషన్‌కార్డుల కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవద్దు

- **భీమదేవరపల్లి తహశీల్దార్ ప్రవీణ్ కుమార్**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):**
తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కొరకు, రేషన్ కార్డుల మార్పులు చేర్పుల కొరకు మీసేవ కేంద్రాల కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడంతో ఇంతకుముందు గ్రామసభలలో, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా మీ సేవలో దరఖాస్తు చేసుకుంటున్నారు, అలా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా రేషన్ కార్డు కొరకు 4579 మొత్తం దరఖాస్తులు రాగా వీటిలో1284 డబుల్ దరఖాస్తులు వచ్చాయి. గ్రామసభలలో 2451 దరఖాస్తులు ప్రజాపాలనలో, 2128 దరఖాస్తులు రాగా, 3295 దరఖాస్తులు డేటా ఎంట్రీ చేసి రేషన్ కార్డు ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేసి సంబధిత శాఖ కు పంపినట్లు తహసిల్దార్ తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్ గ్రామంలో షబేబరాత్ వేడుకలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)** ముస్లిం ల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో గురువారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఎ-బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం, ఈరోజు అల్లాహ్ తన భక్తుల 'రిజక్ (జీవనోపాధి)ని తదుపరి సంవత్సరానికి నిర్ణయిస్తాడు. రాబోయే ఏడాదికి ఎవరు ఏమి సాధిస్తారు? ఎవరికి ఎంత జీవనోపాధి లభిస్తుంది? ఇలా ప్రతి ముస్లిం యొక్క విధిరాత ఈరాత్రి నిర్ణయించబడుతుంది. అల్లాహ్ అందరి పాపాలు క్షమించడమే కాకుండా, ఏడాది పొడవునా చేయవలసిన కార్యాలను కూడా తన సేవకులలో ప్రతి ఒక్కరికీ పంచిపెడతాడు.ప్రతి వ్యక్తి ఏడాదిలో చేసిన పాప పుణ్యాల లెక్కలు కూడా ఈ రాత్రికి అల్లాహ్ ఎదుట ప్రవేశపెట్టబడుతాయని ప్రతి ముస్లింల విశ్వాసం. షబ్ ఎ-బరాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. పవిత్ర ఖురాన్ ను పఠించినారు. మానవజాతి శ్రేయస్సు కోసం దువా చేసినారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నియాజ్ రజా, మౌలానా యాసీన్ ఖాజా పాషా అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించినారు. అనంతరం మౌలానా యాసీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త (స) సతీమణి హజ్రత్ అయిషా ఒకసారి అర్ధరాత్రి నిద్రలేచి చూసేసరికి మొహమ్మద్ ప్రవక్త కనిపించలేదు. ఆమె వెతుక్కుంటూ బయటికి వెళ్లింది. జన్నతుల్ బఖీ అనే ఖనన వాటికలో సమాధుల మధ్య (ప్రవక్త (స) కనిపించారు. హుటాహుటిన ఆయన దగ్గరికి వెళ్లింది. భార్యను చూసిన ప్రవక్త (స) 'అయిషా! నన్నే అనుమానిస్తున్నావా? అల్లాహ్ మన్నింపు, కారుణ్యం కురిసే చేయి ఇది, అందుకే ఈ సమాధుల్లో శాశ్వతంగా నిద్రిస్తున్న వారి మన్నింపు కోసం అల్లాహ్ ను వేడుకుంటున్నాను' అని తన సతీమణికి వివరణ ఇచ్చారు ముహమ్మద్ ప్రవక్త (స).షాబాన్ నెల 15వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇస్లామీయ చరిత్రలో నిలిచిపోయింది. రంజాన్ నెలకు 15 రోజుల ముందు జరిగిన ఈ ఘటనను "షబే బరాత్"గా జరుపుకొంటారు అని చెప్పినారు.ఈ రోజు రాత్రంతా ముస్లింలు జాగారం చేస్తూ మసీదుల్లో నమాజులు ఆచరించారు.షాబాన్ మాసంలో మృతి చెందిన తమ పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి యొక్క సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.తమ పూర్వీకుల సమాధులను సందర్శించినారు. వారి మగ్ఫిరత్ (మన్నింపు)కోసం దువా చేసినారు. దువా అంటే వేడుకోలు షాబాన్ నెల తొలి పదిహేను రోజులు ప్రవక్త (స) ఉపవాసాలు పాటించి రమజాన్ కు సంసిద్ధులయ్యే వారు. శుభాలు సమృద్ధిగా వర్షించే షాబాన్ నెలలో నిర్లక్ష్యానికి తావివ్వకుండ రంజాన్ నెలను స్వాగతించే విధంగా ఎవరికి వారు సన్నద్ధం కావాలి. వీలైనన్ని ఎక్కువ ప్రార్థనలు చేసి దైవ సాన్నిధ్యాన్ని పొందాలి' అంటారు అబ్దుల్ ఖాదిర్ జిలాని రహ్మతుల్లా అలైహ్. సమాధులను సందర్శించడం వల్ల కనువిప్పు కలుగుతుందని ఉలేమాలు షబే బరాత్ సందేశాన్ని వివరించినారు. ఖబరస్తాన్ (ఖనన వాటిక)లో ప్రవేశించేటప్పుడు అస్సలాము అలైకుం 'యా ఆహలల్ ఖుబూర్' అని చెబుతూ లోనికి ప్రవేశించారు. 'సమాదుల్లో నిద్రిస్తున్న మీపై శాంతి శుభాలు కురియుగాక అన్నది దాని అర్థం. ముస్లిం సోదరులు అందరు కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకునీ చాదర్లు సమర్పించారు. ముస్లిం సోదరులు రాత్రంతా జాగరము చేసినారు.ఈ వేడుకల్లో జమ్మికుంట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలిబీ దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు గౌసుద్దీన్‌బిజలీల్, ఇమ్రాన్ హుస్సేన్ ,అల్తాఫ్ ఇమ్రాన్ ,తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థి చేతులు నరికిన వ్యక్తులకు ఉరిశిక్ష విధించాలి



**- అంబేద్కర్ జాతీయ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యం**

**జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మేల్ పిడవూరు గ్రామానికి చెందిన అయ్యా స్వామి అనే దళిత విద్యార్థి బుల్లెట్ వాహనంపై కళాశాలకు వెళ్లి వస్తుండగా అగ్రవర్ణాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడి చేతులు నరికిన వారికి ఉరిశిక్ష విధించాలని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, అంబేద్కర్ జాతీయ ఫిలాసఫీ అవార్డు గ్రహీత పాత సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయ్యా స్వామి అనే దళిత విద్యార్థి బుల్లెట్ వాహనంపై కళాశాలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అగ్రవర్ణాలకు చెందిన వినోద్, ఆది ఈశ్వరన్, వల్లరసులు అనే ముగ్గురు వ్యక్తులు దళిత విద్యార్థి పై దాడికి పాల్పడమే కాకుండా కాకుండా కులం తక్కువ వాడివి, మా ముందే బండి ఎక్కుతావా.. అంటూ దూషిస్తూ రెండు చేతులు నరకడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో రోజు రోజుకు దళిత వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే దళిత విద్యార్థిపై దాడికి పాల్పడ్డ అక్రవర్ణాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు ఉరిశిక్ష విధించడమే సరైన సమాధానం అని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో దళిత సంఘం నాయకులు మేడి మహేందర్, బత్తుల పాండు, పోతుల రాజరత్నం, ఆకినపల్లి సమ్మయ్య పాల్గొన్నారు

## సొసైటీల కాలపరిమితి పెంపు

**- ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**- ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 108 సొసైటీలు**



**కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** ఎరువులు, విత్తనాలు, పంట రుణాల పంపిణీలో రైతులకు క్షేత్రస్థాయిలో కీలక సేవలు అందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలం ఈనెల 14న ముగియనుంది.. ఇప్పటికే పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్లు, పురపాలికలన్నీ ప్రత్యేకాధికారుల పాలన లోనే ఉన్నాయి.బ్యాంకు కార్యకలా పాలన్నీ ఆర్థిక లావాదేవీలతో ముడిపడి ఉన్నాయి.కాబట్టి ప్రత్యేకాధికారుల పాలనతో వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని..ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలనే మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 108 సొసైటీలు ఉండగా సూర్యాపేట జిల్లాలో 47 సొసైటీలు ఉన్నాయి. ఆరు నెలల వరకు తిరిగి చైర్మన్ పరిధిలోనే సొసైటీ కార్యకలాపాలు కొనసాగునున్నాయి. ప్రభుత్వం ఆరు నెలలు కాల పరిమితి పొడిగించిన నేపథ్యంలో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పోస్ట్ ఆఫీస్ చట్టం 2023 వెనక్కి తీసుకునే వరకు నిరంతర పోరాటం

**- పోస్టల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా**




**జమ్మికుంట ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్)** పోస్టల్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు శుక్రవారం హుజురాబాద్ ప్రధాన తపాల కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ మాట్లాడుతూ తపాల శాఖలో ప్రవేశపెడుతున్న నూతన సంస్కరణల వల్ల తపాల వ్యవస్థ నిర్వీర్యం కాబోతుందని ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు ,

పోస్ట్ ఆఫీస్ చట్టం 2023 ప్రకారం తపాల శాఖలో తీసుకుంటున్న నూతన సంస్కరణల ద్వారా ప్రవేశపెడుతున్న ఇంటిగ్రేటెడ్ డెలివరీ సెంటర్ ల ద్వారా పోస్ట్ మెన్ స్టాఫ్ తగ్గిపోతుందని మెకానైజ్డ్ డెలివరీ సిస్టం ద్వారా పోస్ట్ మెన్ ఉద్యోగులకు భద్రత లేనటువంటి విధానాన్ని ప్రవేశపెట్టి రోడ్డు మైలేజీ కిలోమీటర్ కు 98 పైసలు చెల్లించి వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేయడాన్ని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఈమధ్య ప్రవేశపెట్టిన యూనిఫైడ్ పెన్షన్ సిస్టంను వ్యతిరేకిస్తున్నామని ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేసేంతవరకు ఉద్యోగుల పోరాటం నిరంతరమని, ఎనిమిదవ వేతన కమిటీ ద్వారా ఉద్యోగులకు క్యాడర్ చేసి గ్రేడ్ పే పెంచాలని , నిత్యావసరాల ధరల ను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనాన్ని 18,000/- నుండి 45,000/- రూపాయలకు పెంచాలని ఎనిమిదవ వేతన కమిటీలో గ్రామీణ డాక్ సేవకులను తీసుకొని వారికి సివిల్ సర్వెంట్ హోదా ను కల్పించి పెన్షన్, మెడికల్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.

అదేవిధంగా పోస్ట్ ఆఫీస్ ఖాతాలకు సంబంధించి ఏటీఎం కార్డ్స్ ను ఐపిపిబి కి తరలించడానికి వ్యతిరేకిస్తున్నామని ఈ మధ్యకాలంలో చేపట్టినటువంటి ఎస్టాబ్లిష్మెంట్ రివ్యూ ద్వారా తపాలా శాఖలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల పైన తీవ్ర ఒత్తిడి నెలకొందని ఇలాంటి వ్యతిరేకమైనటువంటి మార్పుల ద్వారా డిపార్ట్మెంట్ కు తీవ్ర నష్టం చేకూరుతుందనీ తెలుపుతూ,

ఈ వ్యతిరేక విధానాల ప్రశ్నించేటువంటి సంఘాలను గుర్తింపు రద్దు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తు,

రాంచి హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ నాయకులు కామ్రేడ్ పి రవికుమార్, జై రజనీకాంత్, తిరుపతి నాయక్ ,ఏ అనిల్ కుమార్ ,రాజమౌళి ,ప్రవీణ్ , చంద్రమోహన్, వేణు ,సందీప్, శ్రీనివాస్, సమ్మిరాజు, మీస తిరుమలేష్ , ఎండి రఫీ, హరీష్ అనిల్ ,గౌరవ్ ,స్వామి, సతీష్, ఎర్ర రాజు ,అపూర్వ ,శివాజీ, రాజేష్, సాయి ,సత్యం రాము తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ ఆదేశాలను పాటిస్తున్న ఎలక్షన్ కమీషన్

- **ఎమ్మెల్సీ ఎన్నికలు సక్రమంగా జరగట్లేదు!**
- **మాజీ మేయర్, మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా తారక్ హెూటల్ లో నేడు మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని అన్నారు . స్క్రూటినీ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు వుట్కూరి నరేందర్ రెడ్డి గా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి తర్వాత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా పేరును మార్చేయడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేశారని,అల్ఫోర్స్ అనేది గణిత సైంటిస్ట్ కి సంబంధించిన పేరు అని ఎన్నికల క్రమ సంఖ్యలో ఎలా పరిగణించారాని ప్రశ్నించారు. స్క్రిటీని జరిపిన తర్వాత జిల్లా కలెక్టర్ గారు నరేందర్ రెడ్డి పేరును ఎలా మార్చాలని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు. మేము ముందు నుండే మీడియా సాక్షిగా చెప్తూనే ఉన్నాం మాపై కుట్రలు చేస్తున్నారని .నా పేరు క్రమసంఖ్యలో కిందికి తీసుకువెళ్లని ఉద్దేశంతోనే చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని పార్టీలతో కలిపి మొత్తం ఎమ్మెల్సీ ఎన్నికల బీఫామ్ లు పది మాత్రమే వచ్చాయి , కానీ రాత్రికి రాత్రి 11వ బి ఫామ్ శ్రీకాంత్ అనే ఇండిపెండెంట్ అభ్యర్థికి ఇచ్చారు. ఇండిపెండెంట్గా డిక్లేర్ చేసిన అభ్యర్థికి బి ఫాం ఎలా వచ్చిందో చెప్పాలని అన్నారు నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసిన ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు. సెక్షన్ 15 ప్రకారం పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు మార్చుకోవాలనుకుంటే ఫామ్ నంబర్ 4 సమర్పించక ముందే మార్చుకోవాలి. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే క్లారిఫికేషన్ తప్పులని చెప్తున్నారని అన్నారు. గాంధి భవన్ ఎన్నికల లేక భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్నికల అంటూ మండిపడ్డారు. శుక్రవారం రోజున రాష్ట్ర కేంద్ర ఎన్నికల కమిషన్ కు దరఖాస్తులు సమర్పించిన సర్దార్ రవీందర్ సింగ్ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి, కోమటిరెడ్డి , పెండ్యాల మహేష్ , కెంసరం తిరుపతి , రామ్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు

**- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే పక్కాగా చేపట్టాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. గత 75 ఏళ్లుగా బీసీలను ఏ విధంగా మోసం చేస్తున్నారో అదే తీరులో మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. కరీంనగర్లో ఏర్పాటు,చేసిన విలేకరుల సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాదారు. కాంగ్రెస్ చేపట్టిన కుల గణన అంతా కాకి లెక్కలేనని ఆరోపించారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బీసీ కమిషన్ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు, బీసీ గణన శాస్త్రీయంగా చేయకపోతే హైకోర్టు కొట్టి వేస్తుందని పేర్కొన్నారు. బీహార్, కర్ణాటకలో ఇలాగే జరిగిందని, మరోసారి తెలంగాణలో కూడా అదే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2011 జనాభా లెక్కల ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర కోట్లకు పైగా జనాభా ఉన్నట్లు తేల్చారని సరాసరి జనాభా పెరుగుదల శాతం 13,8 ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ లెక్కన తీసుకున్న ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర జనాభా నాలుగు కోట్ల 20 లక్షలకు పైగా దాటి ఉండాలన్నారు. ఆధార్ లెక్కలు తీసుకున్నా 3,96 కోట్ల ఆదార్లు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. కేంద్రం ఎన్నికల సంఘం జనవరి 3న ఇచ్చిన ఓటరు జాబితా ప్రకారం కూడా 3,30 కోట్ల ఓటర్లు ఉన్నారని విద్యాసంస్థల లెక్కలు తీస్తే మరో 60 లక్షల మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారికంగా లెక్కలు చెబుతున్నాయని వివరించారు. ఈ లెక్కన చూసినా కూడా సుమారుగా నాలుగు కోట్ల తెలంగాణ జనాభా ఉన్నట్టు తేలుతుందని పేర్కొన్నారు. మరి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల 75 లక్షల మంది మాత్రమే తెలంగాణ జనాభా అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలు రాష్ట్రంలో 56 శాతం మేరకు ఉంటారని పేర్కొన్నారు. బీసీలకు వాటా మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తి లేదని, పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశం లో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ కార్పొరేటర్స్ తోట రాములు,ఐలెందర్ యాదవ్, నాయకులు అనిల్ కుమార్, గందే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరచిన పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) :** ఇటీవల శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ సైన్స్ ఒలింపియాడ్ లో స్థానిక అల్గునూరు లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, రెండవ లెవల్ లో నిర్వహించిన ఒలింపియాడ్ లో ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి మూడవ,ఐదవ ర్యాంకులతో పాటు జిల్లా స్థాయిలో రెండు,మూడు స్థానాల్లో ర్యాంకులు వచ్చాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం.శ్రీకర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో అవార్డులు గెలుపొందిన విద్యార్థులలో 9 వ తరగతి కి చెందిన డి.హర్షిణి,7వ తరగతి చెందిన కే.సాన్వి,అలాగే జిల్లా స్థాయిలో 8వ తరగతి చెందిన సత్య త్రివేద్ 2వ స్థానం,7వ తరగతి కి చెందిన రాణా యాదవ్ 3వ స్థానం 9వ తరగతి కి చెందిన పి .సుదీక్షిత 2వ స్థానంలో ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి. యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, గైడ్ టీచర్ ఎస్.వి.ఎస్.రావు గణిత,సైన్స్ ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## న్యాయాన్ని పరిరక్షించే వాళ్లపై
# దాడులు సమాజానికి ప్రమాదం

**- బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి**

**కరీంనగర్ ఫిబ్రవరి14( నినాదం న్యూస్ ) :** న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై దాడులు సమాజానికి ప్రమాదకరమని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళ న్యాయమూర్తి పై గురువారం కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై న్యాయమూర్తుల దాడులు జరగడం బాధాకరమన్నారు. దాడులు జరుగుతుంటే ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలన్నారు. న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమయానికి మంచిది కాదని, సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలన్నారు. లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈనేపథ్యంలో న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్ లైబ్రరీ సెక్రటరీ కే. రాజేందర్ సేనియర్ జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్ బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు పెంచాల ప్రభాకర్ రావు సిరికొండ శ్రీధర్ రావు బలరాం సంపత్ రమేష్ శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణ గౌడ్‌ను గెలిపించండి

**- బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్**




**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శుక్రవారం రోజు అదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ మద్దతుగా హుస్నాబాద్ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ పశ్చిమ రవీందర్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీల నుండి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారు విద్యను వ్యాపారం చేసి ప్రజలను నిలువు దోపిడీ చేసి ఇప్పుడు ఆ అక్రమ సంపదలతో ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారు. వీరు గెలిస్తే వారి విద్యాసంస్థల అభివృద్ధి కొరకు తప్ప ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థుల కొరకు ఏ మాత్రం కృషి చేయాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువచ్చి పేద బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేయాలని చూస్తుంది. 19 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగ సర్వీసు ఉన్న తన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల హక్కుల కొరకు పోరాడేందుకు ముందుకు వచ్చిన పీసీ బిడ్డ పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను గెలిపించాలని రవీందర్ గౌడ్ అన్నారు. వంగ రాజమౌళి , కాశగోని జనార్ధన్, బైరి భాస్కర్ వంగ రాజేందర్ వంగ శ్రీనివాస్ వంగ సత్యం పాల్గొన్నారు.

# జయశంకర్ జిల్లా టీఎస్ జేయూ నూతన కమిటీ ఎన్నిక

**భూపాలపల్లి ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్.యూ.జే.ఐ) నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి రాజు,గట్టు రవీందర్,అరిగేలా జనార్ధన్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,బొచ్చు భూపాల్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సల్వాలా తిరుపతి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,మీడియా ఇంచార్జి గా కార్యూరి సతీష్, ఈసి సభ్యులుగా వ్యాంసాని రాజు,కె. దేవేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు మాట్లాడుతూ టీ.ఎస్.జే.యూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం కు,హక్కుల సాధనకు



జిల్లా కమిటీ పని చేస్తుందని,తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ లకు,తమ



ఎన్నికకు సహకరించిన జిల్లాలోని జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హామీల అమలు కోసం ఛలో హైదరాబాద్

**నర్సంపేట, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేఫపట్టడం జరిగిందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ తెలిపారు.నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్లో ఫిబ్రవరి 20 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు పద్నాలుగు నెలలు గడుస్తున్న పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విదంగా తయారయిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన ఐదు గ్యారంటీలలో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదన్నారు.తెలంగాణ ప్రజల భవిష్యత్తుని బంగారు బాటలో నడిపిస్తామని గొప్పగా చెప్పిన మాటలన్నీ ఒక్కొక్కటి పేల పిండివలే గాల్లో కలిసిపోతున్నాయన్నారు. నిరంకుశపాలకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న ప్రజాస్వామిక పాలన మాటలకే పరిమితమైందన్నారు.కేసీఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పటే విధంగా పాలిస్తామని ఊరువాడ చాటింపు చేసిన కాంగ్రెస్ పాలన గత పాలకులు అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. రైతుబంధుని తము అధికారంలోకి రాగానే ప్రతి ఎకరానికి 15000 చెల్లిస్తామని



ముందు ఆరు గ్యారెంటీలు ప్రకటించిందని,వాటి కొనసాగింపులు చేపట్టిన ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలనను వాగ్దానం చేసిందని పేర్కొన్నారు.ప్రశ్నించే గొంతుకులను పరిరక్షించడమే తమ కర్తవ్యంగా చెప్పి 6 నెలల కాలం గడవకముందే ప్రొఫెసర్

ప్రకటించి కేవలం 12 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పి తన వాగ్దానం నుండి వైదొలిగిందని ఆరోపించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరు పారదర్శకంగా సాగకుండా స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ,తదితర ప్రజాప్రతినిధులు కమిటీని పేదలకు ఇచ్చిన ఇళ్లను ఇంటి స్థలాలను ఫైనల్ చేస్తుందని రేవంత్ సర్కార్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోపే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తారన్నా సర్కార్ 14 నెలల కాలంలో నిండా 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు.ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న సుమారు నాలుగు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి సుమారు 40 లక్షల నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో ఉపాధి హామీ కల్పించాలన్నారు. అదేవిధంగా పోడు ప్రజలు సాగు చేసుకుంటున్నటు వంటి దాదాపు పదిలక్షల పోడు భూములు అన్నింటికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి

జి హరగోపాల్, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు సంధ్యతో పాటు వందలాది మంది విప్లవ సంస్థ నాయకులను కార్యకర్తలపై కుట్ర కేసులు మోపుతూనే వస్తున్నదన్నారు. గత ప్రభుత్వం వలె బూటకపు ఎన్కౌంటర్లు కొనసాగుతూనే ఉన్నాయన్నారు.జీవించే హక్కులు కాల రాస్తుందని, నియంతృత్వ ఫాసిస్టు విధానానికి స్వస్తి చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బోగి సారంగపాని,జక్కుల తిరుపతి,సాంబయ్య, వెంకటేశ్వర్లు పివైఎల్ జిల్లా నాయకులు రంజిత్,పిఓడబ్లు జిల్లా కార్యదర్శి పూలక్క ఐఎఫ్టియూ జిల్లా నాయకులు గొర్రె ప్రదీప్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ నెక్కొండ మండలం చెరువు ముందు తండాకు చెందిన మాజీ సర్పంచ్ మూడు బాలాజీ కుమారుడు, ఖానాపురం మండలం బండమీది మామిడి తండాకు చెందిన అంగోత్ మోతెలాల్ కుమారుడు పవన్ కళ్యాణ్ వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వాదూవరులను ఆశీర్వదించారు. అలాగే దుగ్గొండి మండలానికి చెందిన తెలంగాణా ఆర్య వైష్య సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది హాజరై నూతన వాదూవరులను ఆశీర్వదించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఓసీడీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ లు గుంటుక సోమయ్య, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ వేముల పల్లి ప్రకాష్ రావు, మాజీ వైస్ ఎంపీపీలు ధోనికల సారంగపాణి గౌడ్, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్త, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాకారంలో ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం...




**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదివే వైద్య విద్యార్ధులు జాకారం గ్రామంలో ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఎంబీబీఎస్ పాఠ్యాంశాల్లో బాగంగా కుటుంబ దత్తత కార్యక్రమాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్బంగా విద్యార్థులు ఇంటింటికి తిరిగి వారి కుటుంబ ఆరోగ్య, తాగునీటి వసతి, గృహపరిసరాల పరిశుభ్రత, తదితర విషయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మతి , ఎస్ పి ఎం డిపార్ట్మెంట్ డాక్టర్ శివాని, డాక్టర్ భవాని, ఆరోగ్య విద్యా బోధకులు, బి. తిరుపతయ్య, సిహెచ్ .భాస్కర్, వైద్య విద్య మొదటి సంవత్సరంవిద్యార్థులు ,స్థానిక ఆరోగ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక క్వారీల్లో ఇంటెలిజెన్స్ ఎస్పీ తనిఖీ



**మహాదేవపూర్, ఫిబ్రవరి 14.(నినాదం న్యూస్):** ఇసుక క్వారీల నిర్వహణపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇసుక క్వారీల్లో పోలీసులకు విధులు నిర్వహించే బాధ్యతలు అప్పగించగా తాజాగా ఇంటెలిజెన్స్ అధికారుల తనిఖీలు క్వారీ యజమానులను కలవరపెడుతున్నాయి. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీలను ఇంటలిజెన్స్ ఎస్పీ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్వారీలోని స్టాక్ యార్డులను పరిశీలించిన ఆయన టీజీఎండిసి సిబ్బందితో పాటు లారీ డ్రైవర్లతో మాట్లాడి పలు విషయాలపై అరా తీశారు. లారీలో ఇసుక ఎంత మేరా తీసుక పోవాలని తెలుసుకున్నారు అనంతరం వే బ్రిడ్జి కాంటాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఇంటలిజెన్సీ ఎస్పీ భాస్కర్ తోపాటు ఇంటలిజెన్స్ డిఎస్పి సత్యనారాయణ తదితరులు పలువురు అధికారులు ఉన్నారు. కాగా అక్రమ ఇసుక రవాణపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తుండటంతో ఆయా శాఖల అధికారులు ఆకస్మికంగా ఇసుక క్వారీలను తనిఖీలు నిర్వహిస్తుండటం గమనార్హం.

## తాళం వేసిన రెండిళ్లలో చోరీ...

### - లక్ష నగదు..అర్థ తులం బంగారం అపహరణ

### - మహాముత్తారంలో ఘటన



**మహాముత్తారం, ఫిబ్రవరి 14(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని రెండిళ్లలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడ్డాడు. శుక్రవారం తెల్లవారు జామున తాళాలు వేసిన ఇండ్లలో చొరబడి దొంగతనాలకు పాల్పడ్డారు. మహాముత్తారంకు చెందిన భానోత్ నిర్మల, రంగు రాజేందర్ అలియాస్ బాపు ఇండ్లలో చొరబడి నగదును, బంగారంను దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.బానోత్ నిర్మల ఇంట్లో ఉన్న రూ.30వేల నగదు, అర్థ తులం బంగారం మాటీలను, రంగు రాజేందర్ ఇంట్లో రూ. 60 వేల నగదును దోచుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలాలను సందర్శించి వివరాలు సేకరించారు.

# లింగమంతుల స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నర్సంపేట, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో కొనసాగుతున్న లింగమంతుల స్వామి జాతరకు ముఖ్యఅతిథిగా హాజరై నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి శుక్రవారం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి లింగమంతులస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అలాగే నల్ల బెల్లి మండలం రుద్ర గూడెం గ్రామం లో మాసంపల్లి సుకన్య -సుధాకర్ దంపతుల కుమారుడు అభిలాష్ -అభినయ, చెన్నారావుపేట మండలం అమీనాబాడ్ లో కరదూరి రాజు -కోమల దంపతుల కూతురు మహేశ్వరి -రవి నూతన దంపతుల వివాహ వేడుకలకు ఎమ్మెల్యే మాదవారెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు పెండెం రామానంద్,రంజిత్ రెడ్డి, నల్లబెల్లి, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు అశోక్, తిరుపతి రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఇస్త్రారి శేఖర్ గౌడ్,బావుసింగ్, వైనాల అశోక్, శివారెడ్డి, కొల్లూరి మధుకర్, మొగిలి వెంకట్ రెడ్డి,నర్సంపేట కోర్ట్ ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 14( నినాదం న్యూస్):** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని వినయ్ నగర్ కార్యాలయంలో ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గిరిజన సోదరులందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి వాడవాడలో భోగ్ బండార్ పూజ కార్యక్రమం నిర్వహించాలని భక్తుల గిరిజన సోదరులకు పిలుపునిచ్చారు.రైతు రుణమాఫీ, సకాలంలో ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల సంత్ సేవాలాల్ 286వ జయంతి శుభాకాంక్షలుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల్లో జరిగిన ఆర్థిక విధ్వంసం మరియు అనేక కుంబకోణాలతో ప్రజలు ఎదుర్కొన్న పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ప్రజాపాలనలో రైతులకు 2 రెండు లక్షల రుణ మాఫి చేసి ఫ్రీ బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్తు, 1.75 లక్షా డెబై వేల కోట్ల విదేశీ పెట్టుబడులు మరియు దేశ చరిత్రలోనే మొదటిసారిగా కులగణన చరిత్ర సృష్టించి ప్రజారంజక పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు.1976లో బంజారాల ను ఎస్.టి. లుగా గుర్తించిన అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన సోనియా గాంధీ కి బంజారాలు ఎల్లప్పుడు ఋణపడి ఉంటారన్నారు.రామరాజ్జు గురు నివాలలో సమితి ట్రస్టుద్వారా ప్రభుత్వ పథకాలకు అభిదారులకు అంటే విధంగా ప్రచారి కార్య క్రమాలు చేస్తూ ఈ క్రింది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మద్దతుతో ప్రయత్నం చేయుట. రాయసనవాల్స్ న్యూ ఢిల్లి యందు ప్రస్తుత రాష్ట్రపతి భవన్. నార్త్, సౌత్ బ్లాక్ అండ్ పార్లమెంటు భవన్ నిర్మించిన 350 ఎకరాల లక్కిషా బంజారా తండా కు చెందిన 350 ఎకరాల భూమికి బదులుగా పార్యాయాణలో 200 ఎకరాల భూమి ఇచ్చి మిగితా రావల్సిన 150 ఎకరాలను న్యూఢిల్లీ పరిసరాల్లో పొందుట ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల తిరుపతి హిల్స్ లోని భేరాలు మఠానికి చెందిన 500 ఎకరాల భూమిని భూక బ్జాకారుల నుండి కాపాడి మఠాన్ని భూ కబ్జాదారుల నుండి మఠాన్ని పునరుద్ధరించుట. హైదరాబాద్. బంజారీహిల్స్ లో సేవాలాల్ కు సంబంధించిన 300 ఎకరాల భూమి స్వాధీనం చేయుట. బంజార భాష గోల్బోని అభివృద్ధికి రాజ్యాంగంలోని 8 వ షెడ్యూలులో చేర్చించుట ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిషా, బీహార్, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ లోని బంజారాలు మరియు 18 బంజారా ఉపకులాలను ఎస్.సి.అండ్ ఎస్.టి. లుగా గుర్తించినట్లుగానే తమిళనాడు. యూ.పి.. రాజస్థాన్. గోవా, మహారాష్ట్ర, గుజరాత్, నిర్మాణ, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లోని బంజారాలను ఎస్.సి.అండ్ ఎస్.టి. లుగా గుర్తించాలన్నారు. గ్రామాలకు, పట్టణాలకు దూరంగా ఆడవులు, గుట్టలలో ఉన్న లక్షపై బడిన బంజారా తండాలను, నగ్గాల ను, దారాలను, వాడలను రెవెన్యూ గ్రామ పంచాయితీలుగా గుర్తించి వాటికి ప్రత్యేక బడ్జెట్టు తో కనీస సౌకర్యాల్లాంటి త్రాగునీరు. రోడ్డు, రవాణా, విద్యా, వైద్య, విద్యుత్తు సౌకర్యాలు కల్పన.

# సొసైటీల కాలపరిమితి పెంపు



**కోదాడ, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** ఎరువులు, విత్తనాలు, పంట రుణాల పంపిణీలో రైతులకు క్షేత్రస్థాయిలో కీలక సేవలు అందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలం ఈనెల 14న ముగియనుంది.. ఇప్పటికే పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్లు, పురపాలికలన్నీ ప్రత్యేకాధికారుల పాలన లోనే ఉన్నాయి.బ్యాంకు కార్యకలాపాలన్నీ ఆర్థిక లావాదేవీలతో ముడిపడి ఉన్నాయి.కాబట్టి ప్రత్యేకాధికారుల పాలనతో వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని..ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలనే మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 108 సొసైటీలు ఉండగా సూర్యాపేట జిల్లాలో 47 సొసైటీలు ఉన్నాయి. ఆరు నెలల వరకు తిరిగి చైర్మన్ పరిధిలోనే సొసైటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ప్రభుత్వం ఆరు నెలలు కాల పరిమితి పొడిగించిన నేపథ్యంలో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కులగనణ, ఎస్సీ వర్గీకరణ పై

# కాంగ్రెస్ నేతలకు అవగాహన



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** టీపీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీభవన్ లో కులగనణ, ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీ షర్ట్ల అందజేత..



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఏటూరునాగరం మండలం కొండాయి గ్రామంలో శ్రీ గోవిందరాజుల, నాగులమ్మ, జాతర సందర్భంగా మెగా వాలిబాల్ క్రీడా మహోత్సవాలు నిర్వహించారు. ఈ క్రీడా మహోత్సవాల్లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న హాజరయ్యారు. రెండేళ్లకోసారి క్రీడోత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడా బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొండాయి రాజీవ్ యూత్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. అనంతరం శ్రీ గోవిందురాజులు, నాగులమ్మ, సారలమ్మ అమ్మవార్ల గద్దెలను సందర్శించి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో తదితరులు పాల్గొన్నారు.



## నినాదం ఎఫెక్ట్

# గ్రామ పంచాయతీకి చేరిన రికార్డులు





మల్లూరు జీపీలో జాడలేని రికార్డులు

**మంగపేట, ఫిబ్రవరి 14 ( నినాదం న్యూస్ ) :** మల్లూరు జీపీలో జాడలేని రికార్డులు, బదిలీ అయి నెల దాటినా రికార్డులు అప్పజెప్పని వైనం, అక్రమాలు దిద్దుకోవడానికే అని విమర్శలు, పట్టించుకోని అధికారులు అంటూ శుక్రవారం నినాదం దిన పత్రికలో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. నినాదం కథనంతో మల్లూరు గ్రామ పంచాయతీకి చెందిన రికార్డులు, రిజిష్టర్లు జీపీ కార్యాలయంకి చేరాయి. ఇందుకు సంబంధించి వివరాలు. మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బదిలీ అయి నెల రోజులు దాటినా మల్లూరు గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులు, రిజిష్టర్లు ఇప్పటికీ అతని వద్దనే ఉంచుకోవడంతో గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులు, రిజిష్టర్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేవని తెలిసింది . ఈ విషయంపై నినాదం దినపత్రికలో శుక్రవారం ప్రత్యేక కథనం వచ్చింది. నినాదం దిన పత్రికలో వచ్చిన కథనానికి అధికారులలో చలనం వచ్చింది. మల్లూరు గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులు, రిజిష్టర్లను అప్పజెప్పాలని బదిలీ అయిన కార్యదర్శికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# మినీ మేడారంలో 'లక్ష్మీదేవర'ల సందడి

**- సమ్మక్క తల్లికి అడబిడ్డగా కొలువైన దేవత**
**- వన దేవతల చెంతకు కాలి నడకన**
**-జాతరలో ప్రత్యేక స్థానం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ఆదివాసీల ఆరాధ్య దైవ్యం మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతల చెంతకు లక్ష్మీదేవరలు చేరుకున్నాయి. రెండేళ్ల కోసారి నిర్వహించే మహా జాతర, ఏడాదికోసారి జరిగే మినీ జాతరకు వారం రోజుల ముందు నుంచే గిరిజన దేవతలు కాలినడకన మేడారం బాట పట్టాయి. సమ్మక్కకు ఆడ బిడ్డయిన లక్ష్మీదేవరతో పాటు పోతరాజు, కిష్టస్వామి దేవతల ప్రతిమలు కూడా నాయకపోడ్ పూజారులు వెంట తీసుకుని వెళ్లారు. గిరిజన గ్రామాల్లో కొలువుదీరిన లక్ష్మీదేవరలకు పూజారులు గిరిజన సంప్రదాయ రీతితో, నియమ నిష్ఠలతో పూజలు చేసి బయలుదేరుతారు. మినీజాతర సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని గిరిజన గ్రామాల్లో కొలువుదీరిన లక్ష్మీదేవరలు సమ్మక్క-సారలమ్మ సన్నిధికి చేరుకున్నాయి.

లక్ష్మీదేవర ప్రాశస్త్యం

**ఆదివాసీల ఆరాధ్య దైవ్యం మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతలకు లక్ష్మీదేవర ఆడబిడ్డ.**

లక్ష్మీదేవరకు బావ పోతరాజు, కిష్టస్వామి సోదరుడని గిరిజనులు చెబుతున్నారు. ఈ క్రమంలో సమ్మక్క తల్లి చెంతకు సమ్మక్క ఆడబిడ్డ లక్ష్మీదేవరను ముందుగా తీసుకురావడం ఆనవాయితీగా వస్తోందని గిరిజనులు అంటున్నారు. అందుకే లక్ష్మీదేవరతో పాటు పోతరాజు, కిష్టస్వామి, ప్రతిమలను కూడా తల్లుల చెంతకు తీసుకువెళ్లుతారు. నాయకపోడు ఆరాధ్యదైవమైన లక్ష్మీదేవరకు పూజారులు పూజలు నిర్వహించి మేడారం జాతరకు వారం రోజుల ముందు నుంచే కాలినడకన వెళ్లి తల్లుల వద్దకు చేరుకుంటారు.

**లక్ష్మీదేవరలకు ప్రత్యేక స్థానం**

మేడారంలో రెండేళ్లకోసారి నిర్వహించే మహా జాతర, ఏడాదికోసారి జరిగే మినీ జాతరలో లక్ష్మీదేవరలకు ప్రత్యేక స్థానం ఉందని ఇక్కడి గిరిజనులు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా వస్తున్న ఈ సాంప్రదాయాన్ని ఇక్కడి గిరిజనులు క్రమం తప్పకుండా పాటిస్తున్నారు. గద్దెపై కొలువు దీరే అర్హత మాత్రం లక్ష్మీదేవరకు ఉందని గిరిజనులు అంటున్నారు. అర్హత గల లక్ష్మీదేవర వెళ్లిన తరువాత మేడారంలో జాతర తంతును ప్రారంభించే ప్రక్రియ తరతరాలుగా కొనసాగుతూ వస్తోందని పూజారులు తెలిపారు.

లక్ష్మీదేవరతోనే జాతర ప్రారంభం..

మేడారంలో జరిగే జాతరలను ప్రారంభించే ప్రక్రియ తరతరాలుగా కొనసాగుతూ వస్తుంది. ములుగు జిల్లా బయ్యక్కపేటకు చెందిన లక్ష్మీదేవరతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్థంభంపల్లి (పీకే), సింగారం గ్రామాలకు చెందిన లక్ష్మీదేవరలు జాతరకు ముందు నుంచే అక్కడ కొలువు దీరుతాయి. గిరిజన గ్రామాల్లో ఉన్న లక్ష్మీదేవరలన్నీ మేడారంలోనే కొలువుదీరుతాయి. మహాజాతరకు కోటి, మినీ జాతరకు 20లక్షల మందికి పైగా పాల్గొనే జాతరలో వచ్చే ఇక్కడి బక్ష్మీదేవరలకు ప్రత్యేకమైన స్థానం ఉంది.

# గోర్ బంజారాలకు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి శుభాకాంక్షలు



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 14(నినాదం న్యూస్ ):** లంబాడీల ఐక్య వేదిక లైవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ జాదవ్ తెలంగాణ రాష్ట్ర గోర్ బంజారా ప్రజలకు ప్రపంచ బంజారాల ఐదవ గురువు సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బంజారాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి అనుక్షణం కృషి చేశారన్నారు. సేవా" లాల్ %-% తన పేరులోనే సేవ మారుపేరుగా నిలిచిన సేవాలాల్ తన ఆచరించిన ఆచరణలో కూడా సేవా సద్గుణాలు పుష్కలంగా ఆచరణలో పెట్టి నేటి నవ సమాజానికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్. మహరాజ్ కు మారుమూల తండా నుంచి విశ్వవ్యాప్తంగా ప్రపంచ నలుమూలల్లో ఆరాధ దైవంగా కొనియాడ పడుతున్నరు మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్. వారి చారిత్రక నేపథ్యం వారు తండాల్లో తీసుకువచ్చిన ఆధ్యాత్మిక మార్పులు బంజారా ధర్మ పరిరక్షణ కోసం చేసిన కృషి ఎనలేనిది బంజారా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను పారతులి బంజారా సమాజాన్ని ఒక సన్మార్గంలో నడిపించిన మహనీయుడు బంజారా సంస్కృతి విచ్ఛిన్నమవుతున్న తరుణంలో బంజారా సంస్కృతి సాంప్రదాయాలు బంజారా ధర్మ పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప సద్గురు సేవాలాల్ మహారాజ్ సేవల గురించి వారి మహిమల గురించి వారు చేపట్టిన సంస్కరణల గురించి చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి కార్యక్రమాలు సంస్కరణలు చేపట్టి సమసమాజ స్థాపన కోసం నవ సమాజ నిర్మాణానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచినా మహనీయుడు సేవాలాల్ మహారాజ్ వారి ఆశయాలను వారి సేవలు మార్గంలో ప్రయాణించి నిస్వార్థులుగా సార్థగతులవుదాం ఈ సృష్టి మీద రోజుకు ఎందరో పుడుతూ ఉంటారు. ఎందరూ గిడ్డుతు ఉంటారు. అందులో కొందరు మాత్రమే మహనీయులుగా అవతారపురుషులుగా ఆరాధ్యదైవాలు చరిత్ర పుట్టలో నిలిచి, చరిత్రను తిరగరాసి ఆదర్శవంతులుగా సమాజంలో నిలుస్తారు. మరికొంతమంది మాత్రం చరిత్ర సృష్టింస్తారు.. ఆ కోవకు చెందిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్%ా%తన జీవిత కాలంలో ప్రజల శ్రేయస్సును కోరుకుంటూ స్వశక్తితో జీవించే మార్గాన్ని చూపిస్తూ తండా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను పారదూలి సమాజంలో ఉన్న నిరక్షరాస్యుతను, ఆర్థిక అసమానత్వం తో కృంగిపోతున్న సమాజాన్ని రూపుమాపడానికి అనేక సంస్కరణలు ఉద్యమం లాగా చేపట్టి తండా తండా తిరిగి చైతన్యం పరుస్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి తన జీవితాన్ని త్యాగం చేసినా త్యాగ పురుషుడు సమాజ సేవ కోసం అంకితం చేసిన మహనీయుడు సేవాలాల్ తన పేరులో ఉన్న సేవాభావాన్ని మాటల్లో చెప్పకుండా తాను అనుకున్న ప్రతి పనిని ఆచరణలో చేస్తూ ప్రజల మనలను పొందారు. దేశవ్యాప్తంగా ప్రజల ఆరాధ్యదైవంగా నేడు కోలువాబడుతున్నారు అందుకే నేడు వారిని ఆదర్శంగా తీసుకొని బంజారా సమాజంలో ఐక్యమత్యం గా ముందుకు సాగుతుంది అని భావించవచ్చు. తండాల్లో యువత మన తండాలకు మనమే కథానాయకుల అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సేవాలాల్ మహారాజ్ భక్తజనుల ఆరాధ్యదైవంగా దేశవ్యాప్తంగా బంజారా సమాజంలో భగవత్ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక కాంతి వీరుడుగా పూజించబడుతున్న ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆనాడు సమాజంలో ఆ శాంతి సంక్షోభంతో ఉన్నప్పుడు తన ధర్మ బోధనల ద్వారా జాతిని ధర్మమార్గంలో నడిపించి జాగ్రత్త పరిచి బంజారా సమాజంలో ఆదర్శం ఐక్యమత్యాన్ని చూపించిన బంజారా జాతి యొక్క శక్తిని శాంతిని ఉత్సాహాన్ని ఐక్యమత్యాన్ని పెంపొందించు తపస్వి దైవం సంభూత సంపన్నుడు బంజారా జాతిని దశ దిశా నిర్దేశిస్తు సంరక్షిస్తున్న దైవం శ్రీ భగవాన్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతీలో అతి చిన్న వయసులోనే తన అమూల్యమైన సందేశం తో దశ దిశా నిర్దేశస్తూ సమాజంలో అనేక సామాజిక సంస్కరణలు చేపట్టి నిరంతరం సమాజసేవ వారికి తన జీవితాన్ని త్యాగం చేసి దైవ సన్నిధి చేరిన్నారు. ఆయన మార్గాన్ని ఆదేశిక సూత్రాలను పాటించి పుణ్యాత్ముల అవుదాం%ా%సమస్త జీవకోటికి మాతృ రూపం తల్లిగా వెలసిన అమ్మ భవాని గురించి అమ్మను పూజించాలి కానీ ఫలితం ఆశించవద్దు నీ బంజారాలకు బోధించాడు.. సేవాలాల్ మహారాజ్ అహింసా పాపమని మత్తు ధూమపానం శాపమని హితవు పలికిన మానవుడు మహానుభావుడు బంజారా జాతికె కాకుండా యావత్ సమాజానికి ఆదర్శ పురుషుడు అయ్యాడు సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పేరు ప్రతిష్టలను గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి తన జీవిత కాలంలో ఆచరణలో చూపెట్టి ప్రతి ఒకరు బంజారాలు హింస మత్తు పానీయాలకు బానిస కాకూడదని హితవు పలికాడు. ఆచరణలో బంజారా సమాజం వ్యాపారం నియమితం యుద్ధ సామాగ్రి లు, ముడి సరుకులు తరలించుడం కోసం స్థిర నివాసం లేకుండా దేశం వ్యాప్తంగా బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు అవసరమైన యుద్ధ సామాగ్రిని ఆయా ప్రాంతాలకు చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు ఆ క్రమంలో బ్రిటిష్ పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయింది ఈ పరిస్థితుల్లో జాతి యావత్తు అంధకారంలో ఉన్నప్పుడు ఆ జాతిని సరైన మార్గంలో నడిపించుటకు కొందరు దైవ సంభూతులు ఈ భూమ్మీద జన్మిస్తారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతిని పురోగమిస్తుంది .

# సేవాలాల్ చేయని సేవలేదు

**-బంజారాల ఆరాధ్య దైవం...**
**-ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు**
**-పర్యావరణ పరిరక్షణకై అనేక పోరాటాలు..**
**-ఆధ్యాత్మిక శక్తితో నిజాం రాజును గడగడలాడించిన ధీరుడు...**
**-నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు**



**కోదాడ ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం. 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో జన్మించాడు. ఈయనకు సేవాలాల్ అని నామకరణం చేశారు. సేవాలాల్ విద్యలను నేర్చుకొని బంజారాల సేవలో నిమగ్నమయ్యాడు. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం, ధూమపానం శాపమని హితవు పలికాడు. ఆ రోజుల్లోనే బంజారాల పరువు ప్రతిష్టల గురించి ఊహించి, అహింస సిద్ధాంతానికి పునాది వేశారు. అతడు జగదాంబ అమ్మవారిని పూజించేవారు అతనికి మహిమలు ఉన్నాయని, ప్రజలు భావించేవారు. ఇలా ఆధ్యాత్మిక చింతనతో బంజారా ప్రజల్లో చైతన్యం తెస్తూ, మనోధైర్యాన్ని నింపినాడు.

**ఆధ్యాత్మిక శక్తితో నిజామును గడగడలాడించి.**

నిజాం సామ్రాజ్యాన్ని తన ఆధ్యాత్మిక శక్తితో గడగడలాడించి పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతివీరుడుగా ప్రసిద్ధి కెక్కినాడు. సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక శక్తిని నిజాం సామ్రాజ్యం గ్రహించి ఆయనతో నిజాం సంధి కుదుర్చుకున్నారని చెబుతారు. నైజాం కాలంలో హైదరాబాద్ నగరంలో మశూచి వ్యాప్తి చెందినప్పుడు సంత్ సేవాలాల్ నివసించిన ప్రాంతం అనగా నేటి బంజారాహిల్స్‌లో మశూచి సోకలేదని ఒక కథనం ప్రచారంలో ఉన్నది. ఆధ్యాత్మిక చింతనతో బంజారా ప్రజల్లో చైతన్యం తెస్తూ, మనోధైర్యం నింపిన యుగపురుషుడుగా బంజారాలు కొలుస్తారు. సేవాలాల్ మహరాజ్ అనంతపురం జిల్లాలో పుట్టి హైదరాబాద్‌లో కొంతకాలం నివసించి. చివరిగా మహారాష్ట్ర పోరాఘడ్‌లో స్థిరపడి అక్కడి నుంచి పొహరాఘడ్ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పచుకొని బంజారాలను సంస్కరించే బోధనలు కొనసాగించారు. 1806 డిసెంబర్ 4న మరణించారు. ఆరోజు నుండి బంజారా (లంబాడీ)ప్రజలు సంత్ సేవాలాల్ మహారాజ్‌ను తమ ఆధ్యాత్మిక దైవంగా భావిస్తూ పూజిస్తుంటారు. జయంతి, వర్ధంతులను పండుగలా నిర్వహిస్తారు. జయంతి రోజున పూజలు జరిపి బోగ్ బండారి ప్రసాదాన్ని వండుతారు.

**అన్ని జాతుల అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి సేవలాల్...**

సేవాలాల్ అనేవాడు బంజారాల కోసమే పోరాటం చేశాడని సేవాలాల్ గురించి అందరూ మాట్లాడుతారు. కానీ ఇక్కడే మనం సాంస్కృతికంగా తెలంగాణ సమాజానికి దూరమవుతున్నాం. మన చరిత్రని మనం వక్రీకరించుకుంటున్నాము. హైదరాబాద్‌లో రామానుజ విగ్రహాన్నీ ఆవిష్కరించారు. దాని నుండి మనం ఏం నేర్చుకున్నాం? రామానుజ స్వామి ఒక సామాజిక సంస్కరణ వాది. దేవుడు గుడి అనేవి బ్రాహ్మణులకు మాత్రమే కావని దేవాలయంలోకి వెళ్లి దేవుడిని ప్రార్థించే హక్కు అందరికీ ఉంటుందని. దళితులకు కూడా పూజారి అయ్యే హక్కుందని ఆయన ఒక సంస్కరణ చేశాడు. అద్వైత సిద్ధాంతాన్ని రాశాడు. సేవాలాల్ కూడా కేవలం తన బంజారాల కోసమే పనిచేశాడు అనేది తప్పు. సేవాలాల్ బోధనలలో అతి ముఖ్యమైన బోధన పర్యావరణ పరిరక్షణ అడవులను కాపాడుకోవడం. పర్యావరణ పరిరక్షణ అనేది ఈ ప్రస్తుత ప్రపంచీకరణ ప్రపంచంలో అతి ముఖ్యమైన అంశం. పలు అభివృద్ధి చెందిన మొదటి ప్రపంచ దేశాలు పర్యావరణ పరిరక్షణ కోసమే తీవ్రంగా శ్రమిస్తున్నాయి. కానీ 300 సంవత్సరాల క్రితమే సేవాలాల్ ఇది చెప్పాడని మనం సమాజానికి చెప్పడంలో విఫలమయ్యాం. ఇదే మన మొదటి వైఫల్యం. ఇప్పుడైనా మనం ప్రపంచ పౌరులుగా మారుదాం. మనవాడు గొప్ప, అవతలి వాడు కాదు అనే విషపూరితమైన ఆలోచనలు వదిలి పెడదాం. మనం సేవలాల్‌ని కాపాడుకునే విధానం.

**దేశవ్యాప్తంగా సెలవుదినంగా ప్రకటించాలి : గూగులోతు శ్రీనివాస్**

సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలి .భారతదేశంలో 12 కొట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంప్రదాయాలతో మహా బోగ్ బండార్ పూజలను నిర్వహిస్తారు.